## క్లుప్తంగా

### కోడిపందేల స్థావరంపై దాడులు

**కావలి:** కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేశారు. రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి కథనం మేరకు.. కావలి రూరల్ మండలం చిన్నరామముడుపాళెంలో కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం సీఐ రాజేశ్వరరావుకు సమాచారం అందింది. దీంతో ఎస్సై తిరుమలరెడ్డి తన సిబ్బందితో దాడులు చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. రూ.32,350ల నగదు స్వాధీనం చేసుకున్నారు. కావలి రూరల్ మండలంలో సీకాట, కోడిపందేలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని కోరారు.

### వచ్చే నెల 27 వరకు గ్రామసభలు

**నెల్లూరు(పొగోట):** పీఓ జీ రామ్‌జీ చట్టంపై వచ్చేనెల 27వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు దామా పీఠీ గంగాభవాని తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని కార్యాలయం నుంచి వివిధ మండలాల అధికారులతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. నూతన చట్టం ప్రకారం 125 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. గ్రామసభల్లో వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

### 4న జాబ్‌మేళా

**నెల్లూరు(వీఆర్సీసెంటర్):** రుపవలిలోని ఏపీఎస్సీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మార్చి 4వ తేదీన జాబ్‌మేళా జరుగుతుందని సీఎండీ శనివారంలో శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్సీడీసీఎల్లో పొరుగు సేవల కింద ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నామని, పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు హాజరుకావొచ్చన్నారు. ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, ఈ అవకాశాన్ని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### నగదు విత్‌డ్రా చేస్తుండగా..

- వృద్ధురాలి మెడలోని నరుడు పోలీ

**నెల్లూరు(క్రైమ్):** ఏటీఎంలో నగదు విత్‌డ్రా చేస్తున్న వృద్ధురాలి మెడలోని బంగారు నరుడును గుర్తుతెలియని దుండగుడు తెంపుకెళ్లాడు. పోలీసుల కథనం మేరకు.. నెల్లూరు చిన్నబజారు పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆక్కగారివీధిలో విశ్రాంత బ్యాంక్ ఉద్యోగిని తులసీబాయి పటుబంధం నివాసం ఉంటోంది. ఆమె శుక్రవారం సాయంత్రం నగరంలో షాపింగ్ చేశారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని యూనియన్ బ్యాంక్ ఏటీఎం నగదు విత్‌డ్రా చేసేందుకు వెళ్లారు. ముఖానికి మాస్క్ ధరించిన గుర్తుతెలియని వ్యక్తి అక్కడికి వచ్చి ఆమె మెడలోని 34 గ్రాముల బంగారు నరుడును తెంపుకెళ్లాడు. ఈఘటనపై ఈ పరిణామంతో ఖంగుతిన్న వృద్ధురాలు తేరుకుని అతడిని వెంబడించేలోపే నిందితుడు అప్పటికే వారాయప్పాడు. బాధితురాలు చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

### ఆర్టీసీ ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వ అడుగులు



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**నెల్లూరు సిటీ:** ఆర్టీసీని ప్రైవేటీకరించే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడం సరికాదని ఏపీ ఆటోడ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దామాదర్‌రావు, కార్యదర్శి నరసయ్య అన్నారు. నెల్లూరులోని ఎనుగు సుందరరాయుడి కల్యాణ మండపంలో శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిండుకో బస్సుల పేరుతో మొదట విదేశాల 12 డిపోలను ప్రైవేటీకరించడం తగదన్నారు. ఈ విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన జోనల్ అధ్యక్షుడిగా డి.రవిశంకర్, కార్యదర్శిగా డి.బాబా శ్యామల్, జిల్లా అధ్యక్షుడిగా ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### నిమ్మ ధరలు (కిలో)

| | |
|---|---|
| పెద్దవి | : రూ.90 |
| సన్నవి | : రూ.70 |
| పండు | : రూ.40 |

# బాలికలపై పైశాచికం

- ఇంటా.. బయట కొరవడిన భద్రత
- పెరుగుతున్న వేధింపులు, లైంగిక దాడులు
- తాజాగా కావలిలో దారుణం

ఈ జాగ్రత్తలు తీసుకోవాలి

తెలుగుదేశం పాలనలో బాలికలపై పైశాచిక ఆగడం లేదు. అభంశుభం తెలియని వారిపై మృగాళ్లు దారుణంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా కావలిలో వెలుగు చూసిన ఘటన సభ్య సమాజం తలదించుకునేలా ఉంది. జిల్లాలో తరచూ ఏదో ఒక ప్రాంతంలో బాలికలపై లైంగిక వేధింపులు, దాడుల కేసులు నమోదవుతూనే ఉన్నాయి.

**నెల్లూరు(క్రైమ్):** బాలికలకు ఇంటా.. బయట రక్షణ కొరవడింది. మానవ రూపంలోని కొందరు మృగాళ్లు దారుణంగా వ్యవహరిస్తున్నారు. మనుషులాటి వయస్సున్న వారిపై వృద్ధులు అఘత్యాలకు తెగుడుతున్నారు. ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పి యువకులు లైంగిక దాడులకు పాల్పడుతున్నారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన వారే కామంతో కళ్లు మూసుకుపోయి చిన్నారులను చిదిమేస్తున్న ఘటనలున్నాయి. రక్షకులంటే కులు, దగ్గర బంధువులు, తెలిసిన వారు అఘాయిత్యాలకు ఒడిగడుతున్న ఘటనలు లేకపోలేదు. జిల్లాలో రోజు చేసుకుంటున్న ఇరాంటి ఘటనలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి. లైంగిక వేధింపులు, దాడులకు గురైన వారిలో అనేకమంది ఫిర్యాదులు చేసేందుకు ముందుకు రావడం లేదు. పోలీసుల దృష్టికి తీసుకెళ్తే పరువు పోతుందని, కొందరు ఇతరులకు తెలిస్తే తమబిడ్డ జీవితం నాశనం అవుతుందని, తెలిత్తుకు తిరగలేమని భావించి మరికొందరు మిన్నకుండిపోతున్నారు.

**కఠిన చట్టాలున్నా..**

పోక్సో (ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ ఎఫెన్సెస్ యాక్ట్) చట్టం కఠినమైనదే. దీని కింద కేసు నమోదైతే 20 ఏళ్ల వరకు జైలు శిక్షపడే అవకాశం ఉంది. దీంతోపాటు ఒక్కోసారి జీవితఖైదు విధించవచ్చు. బాధితుల చయస్సు 18 ఏళ్లలోపు ఉంటే పోక్సో కింద కేసు నమోదు చేస్తారు. ఇంత ఉన్నా కామాంధులు ఆగడాలు మాత్రం ఆగడం లేదు.

తల్లిదండ్రులు పిల్లలతో అధిక సమయం గడపాలి. స్నేహపూర్వకంగా మెలగాలి. వారు ఏ విషయమైనా తమతో పంచుకునేలా తీర్చిదిద్దాలి. రోజువారి కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలల్లో ఏం జరుగుతుందో అడిగి తెలుసుకుంటుండాలి. ఆపరిచితులు, ఆకాయిలు ఆడ పట్టింపిస్తా, అసభ్యకరంగా ప్రవర్తించి ఇబ్బందులు పెట్టినా నేరుగా తమకు చెప్పాలని వారికి భరోసా ఇవ్వాలి. ఆడపిల్లలు తమను తాము రక్షించుకునేందుకు అవసరమైన ఆత్మరక్షణ విద్యలు నేర్పాలి. పిల్లలపై అతిగా ప్రేమ చూపిస్తున్నట్లు నటించేవారిపై కన్నేసి ఉంచాలి. అత్యవసర పరిస్థితుల్లో కుటుంబ సభ్యులకు, డయల్ 112కు ఫోన్ చేసింది వారికి సూచించాలి. లైంగిక వేధింపులు, బాలల హక్కులు చట్టాలపై అధికారులు అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలి.

### పోక్సో కేసులో నిందితుడి అరెస్ట్

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్, సీఐ గిరిబాబు

**కావలి:** విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన జ్ఞానంద ప్రసాద్ అనే వ్యక్తిని పోక్సో కేసులో శుక్రవారం అరెస్ట్ అరెస్ట్ చేసినట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో ఆయన వివరాలు వెల్లడించారు. పట్టణంలోని జనతాపేటకు చెందిన జ్ఞానంద ప్రసాద్ చెక్క బండిపై బొరుగుల మిక్చర్, ఇతర తినుబండాలను పెట్టుకుని విక్రయిస్తుంటాడు. పాఠశాలల దగ్గర వ్యాపారం చేస్తుండేవాడు. ఈ క్రమంలో జన తాపేటలోని ఓ ప్రభుత్వ బడిలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు ఉచితంగా తినుబండారాలు, డబ్బులు ఆశ చూపిస్తూ ఆడే ప్రాంతంలో ఉన్న తన ఐదిటి తీసుకెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తుండేవాడు. ఈ విషయాన్ని పిల్లలు తల్లిదండ్రులకు బుధవారం చెప్పారు. తల్లిదండ్రులు ఈ విషయం తమ పరువుకు భంగం అని భావించి ఎవరికీ చెప్పకుండా ఉండిపోయారు. ఈ విషయాన్ని గమనించిన తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

- ఉదయగిరి నియోజకవర్గంలో ఓ యువకుడు ప్రేమ పేరిట బాలికను గర్భవతిని చేశాడు.

### పోక్సో కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు

- ఎస్పీ అజిత వేజెండ్ల

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పోలీస్ అధికారులు

**నెల్లూరు(క్రైమ్):** పోక్సో కేసుల్లో దర్యాప్తును త్వరితగతిన పూర్తిచేసి ఛార్జిషీట్‌లు దాఖలు చేయాలని ఎస్పీ అజిత వేజెండ్ల పోలీసు అధికారులను ఆదేశించారు. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా శుక్రవారం నెల్లూరులోని జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఈ - ఆఫీస్, సీసీటీఎన్ఎస్, డిజిటల్ అండ్ సైబర్ ఫోరెన్సిక్, మొబైల్ డేటా అనాలసిస్, సాఫ్ట్‌వేర్ ఆధారిత పోలీసింగ్ టూల్స్, సీసీ టీవీ ఫుటేజ్ విశ్లేషణ, డ్రోన్ టెక్నాలజీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలీస్ శాఖకు అందుబాటులో ఉన్న ఈ - ఆఫీస్ వ్యవస్థ ద్వారా పరిపాలన ప్రక్రియలను వేగవంతం చేసి పారదర్శకతను పెంపొందించాలన్నారు. దయల్ 112 కాల్స్‌కు సంబంధించి కంట్రోల్ రూమ్ నుంచి ఫీల్డ్ స్థాయి వరకు తక్షణ స్పందన ఉండాలన్నారు. సైబర్ ఫ్రాడ్ కేసుల్లో హోల్డ్ మనీ రికవరీ వేగవంతం చేయాలని, అందుకు సంబంధించిన ఎన్ఓడీపై సైబర్ వింగ్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్పీ సీహెచ్ సౌజన్య, డీఎస్పీలు, పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కొన్ని ఘటనలు

- కోట మండలంలో అటవీ ప్రాంతంలో 12 ఏళ్ల బాలికపై ఆటో డ్రైవర్ లైంగికదాడికి యత్నించాడు.
- గూడూరు పరిధిలో ఐదేళ్ల చిన్నారిపై ఓ వ్యక్తి లైంగికదాడికి ప్రయత్నించాడు.
- కావలి మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలికపై వ్యక్తి లైంగికదాడి చేశాడు.
- కావలిలో స్కూల్ బాలికపట్ల ఓ వ్యక్తి అసభ్యంగా ప్రవర్తించాడు. తల్లిదండ్రుల ఫిర్యాదుమేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.
- నెల్లూరు నగరంలో ఆరేళ్ల బాలికపై తండ్రి పైశాచికత్వం ప్రదర్శించాడు. ఈ విషయాన్ని గమనించిన తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

# 'ఉపాధి'లో అవినీతిపై చర్యలకు డిమాండ్

**నెల్లూరు(వీఆర్సీసెంటర్):** జిల్లాలో ఉపాధి హామీ పనుల్లో జరిగిన అవినీతిలో సంబంధం ఉన్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. నెల్లూరులోని సంతపేటలో ఉన్న సీపీఐ జిల్లా కార్యాలయం రామకోటయ్య భవన్‌లో శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ పీఎం జీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలన్నారు. దేశవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన కేంద్రం చట్టంతోబోవడం లేదన్నారు. జిల్లాలో ఉపాధి పనుల్లో అవినీతి జరిగిందన్నారు. పేదలకు అందాల్సిన నగదును ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది కుమ్మక్కై స్వాహా చేశారన్నారు. అలాగే వెలుగు పథకంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధి, వెలుగు పథకాల్లో జరిగిన అవినీతిపై మార్చి ఒకటి నుంచి 15వ తేదీ వరకు వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. 16వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తామన్నారు. సమావేశంలో నేతలు సీహెచ్ ప్రభాకర్‌రావు, లీలామోహన్, నందిపోగు రమణయ్య, మదు, సిరాజ్, శిరీష, వనజ, షానీమాజ్, శీనయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శేఖర్. చిత్రంలో నేతలు

# కూటమి ప్రభుత్వానికి రూ.14 కోట్ల ముడుపులు

- కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

**గూడూరు రూరల్:** 'హైదరాబాదేడు చెందిన ఓ వ్యక్తికి సిలికా, జనుక అప్పగించారు. అతని నుంచి హామీ ప్రభుత్వానికి నెలకు రూ.14 కోట్లు ముడుపులు అందుతున్నాయి' అని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నాయకుడు చింతా మోహన్ ఆరోపించారు. గూడూరు పట్టణంలోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సిలర్ బంధువుకు సిలికా ఇవ్వడం పెద్ద పొరపాటని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. గూడూరు నియోజకవర్గాన్ని చంద్రబాబు బలహీనం చేశారు కుట్రలో భాగంగానే కావలిలో బలహీనం చేశారు. ఇప్పుడు కావలి మండేపల్లెలో ఇసుక, సిలికాకోసం ఓ కుట్రలో పనులు జరుగుతున్నాయి. ఇసుక అప్పగించిన వారికి ఇసుక, సిలికా అప్పగించిన వారికి ఇసుక, సిలికా అప్పగించిన వారికి ఇసుక, సిలికా